https://epaper.sakshi.com

క్లుప్తంగా

అధికారంలో ఉన్నా పనులు కావట్లేదు

జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సర్వసభ్య సమావేశంలో కార్యకర్తల ఆవేదన

గుంటూరు ఎడ్యుకేషన్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా తమకు పనులు జరగడం లేదని జనసేన కార్యకర్తలు ఆవేదన వెళ్లగక్కారు. సోమవారం అమరావతి రోడ్డులోని ఓ ఫంక్షన్‌హాల్లో జనసేనపార్టీ ఉమ్మడి గుంటూరుజిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కార్యకర్తలు గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి చిన్న సర్టిఫికెట్ తెచ్చుకోలేపోతున్నామని, అధికారులు అసలు తమకు విలువ ఇవ్వడం లేదని వాపోయారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లెందని గొప్పగా చెప్పుకోవడం తప్ప, క్షేత్రస్థాయిలో గ్రామాలు, మండలాల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు కరువైందని బహిరంగంగా విమర్శలు చేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఇలా ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏవిధంగా ముందుకెళ్తామని నాయకులను ప్రశ్నించారు?. వేదికపై కూర్చున్న నాయకులు సైతం పలు అంశాలపై అసంతృప్తి వెళ్లగక్కే ప్రయత్నం చేయగా వారిని శ్రీనివాసయాదవ్, వెంకటేశ్వరరావు వారించారు.

బలం పుంజుకుంటేనే పవన్‌ను సీఎంగా చూడగలం

జనసేన పార్టీ బలోపేతం కావడం ద్వారానే పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడగలమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాసయాదవ్ అన్నారు. జనసేన పార్టీ భాగస్వామ్యంతోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, జనసేన లేకుంటే ప్రభుత్వానికి మనుగడ లేదని స్పష్టం చేశారు. జనసేన పార్టీ తక్కువ సీట్లలో ప్రాతినిధ్యం వహిస్తున్న దృష్ట్యా ప్రభుత్వంలో ప్రాధాన్యత తగ్గిందన్నారు. మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున అభ్యర్థులను పోటీ చేయించి, ఎక్కువ సీట్లు గెలిపించుకోవాలని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో 76 డివిజన్లలో అన్నింటినీ కూటమి గెలిచే విధంగా ఇప్పటి నుంచే కసరత్తు చేయాలన్నారు. జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమిలో విభేదాలు లేవని, నాయకుల మధ్య నెలకొన్న కొద్దిపాటి విభేదాలతో టీడీపీ, జనసేనకు ఇబ్బందులు లేవని అన్నారు. నాయకుల మధ్య విభేదాలు, పలువురు జనసేన పార్టీ ప్రజాప్రతినిధులపై కేసుల వ్యవహారమై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు దాటవేశారు.

ఉద్యోగాల పేరుతో మోసం

- పోలీసు పీజీఆర్‌ఎస్‌లో బాధితుల ఆవేదన
- అర్జీలు స్వీకరించిన ఎస్పీ వకుల్ జిందాల్

బాధితుల సమస్య అలకిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం: ఉద్యోగాల పేర్లతో మోసగించాడని ఇరువురు మహిళా బాధితులు వాపోయారు. నగరంపాలెం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పీజీఆర్‌ఎస్ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార సమావేశం నిర్వహించారు. ఫిర్యాదిదారుల నుంచి అర్జీలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్వీకరించారు. బాధితుల మొర అలకరించారు. పీజీఆర్‌ఎస్ ఫిర్యాదులను శ్రద్ధగా పరిశీలించాలని జిల్లా ఎస్పీ చెప్పారు. వెనువెంటనే చర్యలు చేపట్టాలని పోలీస్‌స్టేషన్ల అధికారులకు సూచించారు. ప్రజా సమస్యలను నిర్ణీత వేళల్లో పరిష్కరించాలని చెప్పారు. 161 మంది ఫిర్యాదులు అందించగా, జిల్లా ఏఎస్పీ రమణమూర్తి (పరిపాలన), డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి (మహిళా పీఎస్), అబ్దుల్‌అజీజ్ (తూర్పు డీఎస్పీ) ఫిర్యాదులను స్వీకరించారు.

ఫోన్ పే ద్వారా రూ.2 లక్షలు చెల్లించాం

గతేడాది ఫిబ్రవరిలో తెలిసిన ఓ వ్యక్తి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. దీంతో నేను, నా సోదరుని భార్య కలిసి రూ.2 లక్షలు దఫాల వారీగా అతనికి చెల్లించాం. ఫోన్‌పే ద్వారా డబ్బులు చెల్లించాం. తమ వద్ద చెల్లింపులకు సంబంధించి ఆధారాలు ఉన్నాయి. అతని ఉద్యోగాల విషయమై పలుమార్లు అడిగాం. అతని నుంచి సరైన సమాధానం రాలేదు. దీనికితోడు మొబైల్ ఫోన్ లిఫ్ట్ చేయడంలేదు. ఉద్యోగాల పేర్లతో మోసగించిన అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– బాధితులు, శ్రీనగర్ మూడో వీధి.

ఒకరికి ఒకరూ రిజిస్ట్రేషన్

ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా తెలిసిన వారి వద్ద రూ.5 లక్షలు కాల్‌మనీ కింద తీసుకున్నా. దీనికిగాను రెండు ఎకరాలలో ఎకరం పది సెంట్లు తనఖా అని చెప్పి, సేల్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మూడేళ్ల క్రితం వడ్డీతో సహా అసలు చెల్లించాం. నా పొలం తిరిగి రిజిస్ట్రేషన్ చేయకుండా మరొకరికి రిజిస్ట్రేషన్ చేశారు. నోటు కాగితాలు ఇవ్వకపోగా నాపై తప్పుడు కేసులు బనాయించారు. అంతేగాక తెనాలి రెండో కోర్టులో దావా వేశారు. అప్పటి నుంచి పొజిషన్‌లో మేం ఉన్నాం. ఈ క్రమంలో ఓ పోలీస్, రాజకీయ నాయకుడి ప్రవేశించి మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్న వ్యక్తులు రూ.20 లక్షలు చెల్లించాలని బెదిరిస్తున్నారు.

–పద్మావతి, దుగ్గిరాల మండలం.

బ్యాంక్ మేనేజర్ మోసంపై..

సుమారు 15 ఏళ్ల కిందట ఓ బ్రాంచి మేనేజర్‌కి రూ.3 లక్షలు ఇవ్వగా, అతను చెక్కు, ప్రామిసరి నోట్ ఇచ్చారు. ఈ క్రమంలో అతను డబ్బులు ఇవ్వకపోవడంతో కోర్టులో దావాలు జరిగాయి. రెండేళ్ల కిందట పెద్దల సమక్షంలో రాజీ కుదరగా, రూ.6 లక్షలు చెల్లించేందుకు ఒప్పుకున్నారు. ఈ క్రమంలో బ్యాంక్ మేనేజర్ సోదరుడు తమకు లక్ష రూపాయాలు చెల్లించారు. మిగతా డబ్బులు విషయమై అడిగితే కాలయాపన చేస్తున్నారు. 2024లో భర్త క్యాన్సర్‌తో మృతి చెందారు. చికిత్స నిమిత్తం అప్పులు చేశాం. ప్రస్తుతం నగదు అడిగితే తమపై ఎస్‌సి, ఎస్‌టి కేసు పెడతామని బెదిరిస్తున్నారు.

– షేక్.మాహబూబ్‌సుభానిబి, నెహ్రూనగర్ 9/3వ అడ్డరోడ్డు.

పది లక్షలు చెల్లించకపోగా బెదిరింపులు

ఐదేళ్ల కిందట 113 తాళ్లూరుకి చెందిన ఓ వ్యక్తి ఫిరంగిపురంలో ఓపెన్ ప్లాట్స్ వెంచర్ వేశారు. చేరొక ప్లాట్‌ను రూ.5 లక్షలు చొప్పున రూ.10 లక్షలకు కొనుగోలు చేశాం. ఈనెల్లో ప్లాట్ విక్రయించాలని సదరు వెంచర్ నిర్వాహకుడికి తెలియజేశా. నీకు ప్లాట్ ఎక్కడ ఉంది అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడాడు. ఇందులో ఉన్న భార్యాభర్తలకి ఇదే విషయమై చెప్పగా, వారి నుంచి సరైన సమాధానం చెప్పలేదు. ఈ ముగ్గురి వల్ల మోసపోయాం. 113 తాళ్లూరుకి చెందిన వ్యక్తితో తమకు ప్రాణహాని ఉంది. తమకు న్యాయం చేయగలరు.

– మద్ది ప్రకాష్‌బాబు, వాసవినగర్, పోలిశెట్టి వెంకటరామారావు, ముప్పిరిశెట్టి వారి వీధి, కొత్తపేట.

ఓబీసీ రిజర్వేషన్ల సభకు వైఎస్సార్ సీపీకి ఆహ్వానం

సజ్జల రామకృష్ణారెడ్డికి ఆహ్వానపత్రం అందజేస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

గుంటూరుమెడికల్: బీపీ మండల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో సోమవారం కలిశారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్‌ల అంశంపై జరిగే సమావేశానికి ఆహ్వానించారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏప్రిల్ 19న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్‌ల ఆవశ్యకత అనే అంశంపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశానికి బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొని చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్లపై తమ వైఖరిని వెల్లడించాలని సజ్జలని కోరారు. దీనిపై సజ్జల మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్‌లకు అనుకూలమని తెలిపారు. తమ పార్లమెంటరీ పార్టీ గతంలోనే రాజ్యసభలో ఈ విషయం స్పష్టం చేసిందని పేర్కొన్నారు. 19న జరిగే అఖిలపక్ష సమావేశంలో తమ పార్టీ పాల్గొని తమ వైఖరిని స్పష్టంగా వెల్లడిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైల్వే ఓబీసీ సంఘ అధ్యక్షుడు బీవీఎన్ సత్యనారాయణ, నాయకులు ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బృందావన్ గార్డెన్స్ బ్రాంచి-13591
డోర్ నెం 3-28-24/7, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.ఐ.ఆర్ కాంప్లెక్స్, అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా, కుందుల రోడ్డు, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522006.
ఫోన్: 0863-2218383, Email id: ubin0813591@unionbankofindia.bank.in

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9 నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బృందావన్ గార్డెన్స్ బ్రాంచి (13591) కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా ది.30-04-2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

ఇ వేలం తేది మరియు సమయం : 30-04-2026, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

1. ఋణగ్రహీత, తనఖాదారు మరియు హామీదారుల పేరు మరియు చిరునామా: 1. శ్రీ మక్కెన సుభాష్ చంద్ర, తండ్రి: అచ్చయ్య, (జి.పి.ఏ హోల్డర్ శ్రీ మక్కెన అచ్చయ్య ద్వారా ప్రాతినిధ్యం వహించబడిన వారు) ప్రధాన చిరునామా: ఇంటి నెంబర్ 5-6-23, శ్రీ సాయి రోడ్, నాగార్జున నగర్, సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్-522403. మరో చిరునామా: ఫ్లాట్ నెంబర్ 3ఎ, 3వ అంతస్తు, సంతోష్ టవర్స్, డోర్ నెంబర్ 2-14-126/2, సర్వే నెంబర్ 206/1, 3వ లైన్, శ్యామల నగర్, ఎస్.ఆర్.ఓ నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. 2. శ్రీ మక్కెన అచ్చయ్య, తండ్రి: లక్ష్మయ్య, ప్రధాన చిరునామా: ఇంటి నెంబర్ 5-6-23, శ్రీ సాయి రోడ్, నాగార్జున నగర్, సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్-522403. మరో చిరునామా: ఫ్లాట్ నెంబర్ 3బి, 3వ అంతస్తు, సంతోష్ టవర్స్, డోర్ నెంబర్ 2-14-126/2, సర్వే నెంబర్ 206/1, 3వ లైన్, శ్యామల నగర్, ఎస్.ఆర్.ఓ నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001.
బకాయి మొత్తం: ది. 28.02.2026 నాటికి రూ. 57,46,716.46 పైసలు (అక్షరాలా యాభై ఏడు లక్షల నలభై ఆరు వేల ఏడు వందల పదహారు రూపాయలు మరియు నలభై ఆరు పైసలు మాత్రమే).

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం. 1: గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నల్లపాడు, సర్వే నెంబర్ 206/1 వద్ద గల మొత్తం 475.64 చదరపు గజాల స్థలంలో "సంతోష్ టవర్స్" (డోర్ నెంబర్ 2-14-126/ఎ) అపార్ట్‌మెంట్ నందు మూడవ అంతస్తులో ప్లింత్ ఏరియా 1332 చదరపు అడుగులు (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ స్థలంతో కలిపి). దీనితో పాటు మొత్తం స్థలంలో 45 చదరపు గజాల అవిభాజ్య, నిర్దేశించని మరియు విభజించడానికి వీలులేని భూమి వాటా గల ఫ్లాట్ నెంబర్ 3ఎఫ్2(3ఎ). అపార్ట్‌మెంట్ హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: కొంత భాగం క్రోసూరి లక్ష్మీ కామేశ్వరి గారి ఆస్తి మరియు కొంత భాగం నల్లపాడు వెంకట రత్నం గారి ఆస్తి; దక్షిణం: సుభాని గారి ఆస్తి; పడమర: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు; ఉత్తరం: మెట్టు గోవిందరెడ్డి గారి ఆస్తి. ఫ్లాట్ హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ఉమ్మడి కారిడార్; దక్షిణం: ఖాళీ స్థలం; పడమర: ఉమ్మడి కారిడార్; ఉత్తరం: ఖాళీ స్థలం.
రిజర్వు ధర (రూ.): రూ. 43,85,000/-, ధరావత్తు ధర : రిజర్వు ధర పై 10%, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 43,000/-

ఆస్తి నెం. 2: గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నల్లపాడు, సర్వే నెంబర్ 206/1 వద్ద గల మొత్తం 475.64 చదరపు గజాల స్థలంలో "సంతోష్ టవర్స్" (డోర్ నెంబర్ 2-14-126/ఎ), అపార్ట్‌మెంట్ నందు మూడవ అంతస్తులో ప్లింత్ ఏరియా 1600 చదరపు అడుగులు (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ స్థలంతో కలిపి). దీనితో పాటు మొత్తం స్థలంలో 50 చదరపు గజాల అవిభాజ్య, నిర్దేశించని మరియు విభజించడానికి వీలులేని భూమి వాటా గల ఫ్లాట్ నెంబర్ 3ఎఫ్1(3బి). అపార్ట్‌మెంట్ హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: కొంత భాగం క్రోసూరి లక్ష్మీ కామేశ్వరి గారి ఆస్తి మరియు కొంత భాగం నల్లపాడు వెంకట రత్నం గారి ఆస్తి; దక్షిణం: సుభాని గారి ఆస్తి; పడమర: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు; ఉత్తరం: మెట్టు గోవిందరెడ్డి గారి ఆస్తి. ఫ్లాట్ హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ఉమ్మడి కారిడార్; దక్షిణం: ఖాళీ స్థలం; పడమర: ఖాళీ స్థలం; ఉత్తరం: ఖాళీ స్థలం.
రిజర్వు ధర (రూ.): రూ. 52,67,000/-, ధరావత్తు ధర : రిజర్వు ధర పై 10%, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 52,000/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx. or https://baanknet.com. లో అందించిన లింక్‌ను సందర్శించండి.
తేది: 04.04.2026 అధీకృత అధికారి
ప్రదేశము: గుంటూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రిజిస్ట్రేషన్ సర్‌చార్జి నిధులు విడుదల చేయాలి

మంత్రి లోకేష్‌కు జెడ్పీ చైర్‌పర్సన్ వినతి


మంత్రి లోకేష్‌తో హెనీ క్రిస్టినా, కత్తెర సురేష్‌కుమార్

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.34 కోట్ల రిజిస్ట్రేషన్ సర్‌చార్జి నిధులు విడుదల చేయించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా విజ్ఞప్తి చేశారు. సోమవారం మంత్రి లోకేష్‌ను ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసిన హెనీ క్రిస్టినా, కత్తెర సురేష్‌కుమార్ దంపతులు జెడ్పీకి రావాల్సిన నిధులు, బకాయిల విషయమై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన లోకేష్ నిధుల విడుదలకు హామీ ఇచ్చినట్లు హెనీ క్రిస్టినా తెలిపారు.

పేలుడులో గాయపడ్డ పోలీసులకు అండగా ఉంటాం

హోం మంత్రి అనిత

పోలీసుల కుటుంబ సభ్యులతోమాట్లాడుతున్న హోమ్ మంత్రి అనిత

మంగళగిరి టౌన్: కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో బాణసంచా పేలుడు ఘటనలో గాయపడిన బాధితులకు అండగా ఉంటామని రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. మంగళగిరి మండల పరిధిలోని చినకాకాని ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చల్లపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ దుర్గ ఆంజనేయులు, కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, డ్రైవర్ నాగరాజులను సోమవారం హోమ్ మంత్రి అనిత పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలీసులకు ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చికిత్స పొందుతున్న పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించినట్లు పేర్కొన్నారు. కానిస్టేబుల్ అబ్దుల్లా 50-60 శాతం గాయాలతో ఉన్నారని చికిత్సకు సహకరిస్తున్నట్లు వైద్యులు తెలిపారన్నారు. మిగిలిన ఇద్దరిని ప్రాణాపాయం లేదని తెలిపారు. గాయపడిన పోలీసుల ఆరోగ్య పరిస్థితులను కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం చికిత్సపొందతున్న వారికి మెరుగైన వైద్య అందించాలని ఎన్‌ఆర్‌ఐ వైద్యులను ఆదేశించారు.

దరఖాస్తుల స్వీకరణ

గుంటూరుఎడ్యుకేషన్: అరండల్‌పేట 12/3లోని వావిలాల సంస్థ గ్రంథాలయ శాస్త్ర పాఠశాల ఆధ్వర్యంలో గ్రంథాలయ శాస్త్ర సర్టిఫికెట్ కోర్సు(సీఎల్‌ఐఎస్)లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు సంస్థ ప్రిన్సిపాల్ డి.రాంబాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియెట్ పూర్తి చేసి 18 ఏళ్ల వయసు నిండిన అభ్యర్థులు తెలుగు, ఇంగ్లీషు మీడియంలో గల కోర్సులను ఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు. వివరాలకు సంస్థ కార్యాలయంతోపాటు 0863-2237375, 9396238946 నంబర్లో సంప్రదించాలన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముక్తేశ్వరరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 88866 40777
వాహనముల తనిఖీ కొరకు : 98856 03986

ఇ-వేలం ద్వారా వాహనములు అమ్మకం (హైపోథికేషన్)

ఈ దిగువ ఉదహరించిన ఋణగ్రహీత వాహనముల కొనుగోలు కొరకు ఋణసౌకర్యము వినియోగించుకున్నారు. ఋణగ్రహీత ఋణము యొక్క వాయిదాలు చెల్లించుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారిచే సదరు వాహనములు జప్తు చేయబడి ఆన్‌లైన్ వేలం ద్వారా వేలం వేయుటకు ఈ దిగువ తేదీన నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత(ల) పేరు : మెస్సర్స్ పాపులూరి కార్పొరేషన్, ప్రొప్రయిటర్ : పాపులూరి సుబ్రహ్మణ్య స్వామి, ఫ్లాట్ నెం. 308, వసంత్ రెసిడెన్సీ, లక్ష్మీ నరసింహ కాలనీ, మంగళగిరి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522508. శ్రీ పాపులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : పి. వెంకట సుబ్బయ్య, ఫ్లాట్ నెం. 907, వాల్నట్ బ్లాక్, రెయిన్ ట్రీ పార్క్, ద్వారక కృష్ణ టౌన్‌షిప్, ఐజెఎమ్ నంబూరు, పెదకాకాని, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522508. వేరొక చిరునామా: శ్రీ పాపులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : పి. వెంకట సుబ్బయ్య, ఫ్లాట్ నెం. 0122, మ్యాపిల్ బ్లాక్, రెయిన్ ట్రీ పార్క్, ద్వారక కృష్ణ టౌన్‌షిప్, ఐజెఎమ్ నంబూరు, పెదకాకాని, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522508.

వసు.	రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 UF 9439	TATA MOTORS LTD/PRIMA 2825.TK EBSVI, SR 16BX/DIESEL/TIPPER	APRIL - 2022	Rs. 20,40,000/-	Rs. 2,04,000/-
2	AP 39 UF 9319	TATA MOTORS LTD/PRIMA 2825.TK EBSVI, SR 16BX/DIESEL/TIPPER	APRIL - 2022	Rs. 20,40,000/-	Rs. 2,04,000/-
3	AP 39 UF 9749	TATA MOTORS LTD/PRIMA 2825.TK EBSVI, SR 16BX/DIESEL/TIPPER	APRIL - 2022	Rs. 20,40,000/-	Rs. 2,04,000/-
4	AP 39 UF 9849	TATA MOTORS LTD/PRIMA 2825.TK EBSVI, SR 16BX/DIESEL/TIPPER	APRIL - 2022	Rs. 20,40,000/-	Rs. 2,04,000/-
5	AP 39 UF 9839	TATA MOTORS LTD/PRIMA 2825.TK EBSVI, SR 16BX/DIESEL/TIPPER	APRIL - 2022	Rs. 20,40,000/-	Rs. 2,04,000/-
6	AP 39 UF 9769	TATA MOTORS LTD/PRIMA 2825.TK EBSVI, SR 16BX/DIESEL/TIPPER	APRIL - 2022	Rs. 18,70,000/-	Rs. 1,87,000/-
7	AP 39 UF 9829	TATA MOTORS LTD/PRIMA 2825.TK EBSVI, SR 16BX/DIESEL/TIPPER	APRIL - 2022	Rs. 20,40,000/-	Rs. 2,04,000/-

వాహనములు తనిఖీ చేయు ప్రదేశం: వెంగమాంబ పార్కింగ్ యార్డు, గొల్లపూడి, విజయవాడ.
ఇ-వేలం తేది మరియు సమయం : 22-04-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడవు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) విజేత బిడ్డరు పేరుపై వాహనములు బదిలీ చేయుటకు సంబంధించి సంబంధిత అన్ని ఖర్చులు విజేత బిడ్డరు మాత్రమే భరించవలెను. తేది: 07-04-2026 నుండి తేదీ: 21-04-2026 వరకు బ్యాంకు పనివేళల యందు వాహనములు తనిఖీ చేసుకొనవచ్చును. 5) ట్యాక్స్ నిబంధనల ప్రకారం జిఎస్‌టి & టీసిఎస్ & ఇతర ఛార్జీలు వర్తిస్తాయి. 6) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance యొక్క వెబ్‌పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 8291220220ను సంప్రదించండి.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

తేది : 06-04-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, SBI, SARB, విజయవాడ

గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

- గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్
- సలాం సెంటర్‌లో కార్డన్ సెర్చ్
- పాత నేరస్తుల ఇళ్లు పరిశీలన
- 65 వాహనాలను సీజ్

మాట్లాడుతున్న గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

తాడేపల్లిరూరల్: గుంటూరు జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు నిర్మూలించడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. సోమవారం తెల్లవారుజామున మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి పట్టణం సలామ్ హోటల్ సెంటర్‌లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఈ కార్యక్రమంలో పాల్గొని గతంలో గంజాయి, ఇతర కేసుల్లో పట్టుబడిన వారి నివాసాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపుగా 200 నివాసాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎస్పీతోపాటు నార్త్‌జోన్ డీఎస్పీ మురళీకృష్ణ, తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు, జిల్లా కేంద్రంతోపాటు తాడేపల్లి, మంగళగిరి పరిసర ప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్ల నుంచి దాదాపు 100 మంది సిబ్బంది పాల్గొన్నారు. కార్డన్ సెర్చ్ అనంతరం ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గంజాయి విక్రయించడంతో పాటు తాగుతున్నారని సమాచారం రావడంతో తనిఖీలు చేపట్టామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 39 ప్రాంతాల్లో ఈ కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. తాడేపల్లిలో పలు ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ చేశామని, సలాం హోటల్ సెంటర్‌లో నిర్వహించగా 65 ద్విచక్రవాహనాలకు ఎటువంటి పత్రాలు లేకుండా ఉన్నాయని, వాటన్నింటి పత్రాలను పరిశీలించి డాక్యుమెంట్ ఉన్న వాహనాలను ఇచ్చివేస్తామని, లేని పక్షంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

విజ్ఞాన్ నిరులా విద్యార్థినికి గోల్డ్ మెడల్ పురస్కారం

గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి గోల్డ్‌మెడల్ అందుకుంటున్న విద్యార్థిని ప్రియాంక

గుంటూరు రూరల్: ఇటీవల కాకినాడ జేఎన్టీయూలో నిర్వహించిన 12వ స్నాతకోత్సవ వేడుకల్లో విజ్ఞాన్ నిరులా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఐటీ విభాగ విద్యార్థిని గుండా ప్రియాంకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ రాధిక తెలిపారు. సోమవారం పెదపలకలూరు రోడ్డులోని కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థిని అభినందనసభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ గుండా ప్రియాంక తన కృషి, పట్టుదల, అంకితభావంతో ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకుని సంస్థకు మరింత ఖ్యాతిని తీసుకువచ్చిందన్నారు. ఆమె సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. ప్రియాంకను విజ్ఞాన్‌సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఐటీ విభాగాధిపతి డాక్టర్ కె.వి.ఎస్. రామకృష్ణ అభినందించారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | పలకలూరు బ్రాంచి
చైతన్య స్కూల్ సమీపంలో, ప్రవీణ్ హాస్పిటల్ వెనుక, పేరేచర్ల రోడ్, గుంటూరు-522009. ఈమెయిల్: DBPKUR@bankofbaroda.com, ఫోన్: 8977513921

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం నోటీసు

అనుబంధం-IV-ఎ(రూల్ 8(6) చూడవలెను)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) &9(1) లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ [illegible]

[illegible]

రిజర్వు ధర: రూ. 51,26,490/- ధరావత్తు: రూ. 5,12,649/- బిడ్ పెంపుదల: రూ. 20,000/-
ఈ-వేలం తేదీ & సమయం: 22-04-2026, మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు

[illegible]

https://bankofbaroda.bank.in/e-auction [illegible] https://baanknet.com [illegible] 8977513921 [illegible]
ప్రదేశం: పలకలూరు, తేది: 06.04.2026 అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

వాజ్‌పేయి చరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎస్ మాధవ్

మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

గుంటూరు మెడికల్: మాజీ ప్రధాని వాజపేయ్ చరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎస్. మాధవ్ పేర్కొన్నారు. బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ గుంటూరు లక్ష్మీపురంలోని వాజపేయి సర్కిల్‌లో వాజపేయి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాధవ్ మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భావం జరిగి నేటికి 46 వసంతాలు పూర్తయ్యాయన్నారు. మన ఊరు-మన జండా కార్యక్రమం ఆరునెలలపాటు కొనసాగిస్తామని తెలిపారు. ప్రతి గ్రామానికి రూ.2 కోట్లు నిధులు కేంద్రం విడుదల చేసిందని తెలిపారు. ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని చెప్పారు. అటల్ బీహారి వాజపేయి చరిత్ర బీజేపీ చరిత్రతో ముడిపడి ఉందన్నారు. ఒక చేతిలో బీజేపీ జెండా, మరో చేతిలో కూటమి అజండా ఉండాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా రూ.15 లక్షల కోట్లు ఏపీకి కేంద్ర కేటాయించిందన్నారు. బెహరా గాయత్రి, పి.రవికుమార్, డాక్టర్ స్రవంతి, లకరా, పవన్‌సాయి, సోలంకి, మహాలక్ష్మి, మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, పనతల సురేష్, సయ్యద్ బాషా, యడ్లపాటి స్వరూపరాణి, కొత్తూరు వెంకట సుబ్బారావు, భీమినేని చంద్రశేఖర్, గంగాధర్, నేరళ్ల మాధవరావు, వక్కలగడ్డ తిరుమలరావు పాల్గొన్నారు.

ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పార్టీ గుంటూరు జిల్లా కార్యాలయం వాజ్‌పేయ్ భవన్ వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీన్ మాధవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మీ లతీష్ గౌడ్. 98489 86831 [G-2]

SERVICES

BUSINESS OFFER

■ ITR/ Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి. 7406393937. [IA-564]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071 [G-251]

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 83338 33368 [B-2686]

WANTED

■ గుంటూరు ప్రముఖ ఆఫీస్‌లో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు అకౌంటెంట్, HR's, ఆఫీస్ బాయ్స్ కావలెను. సంప్ర: 8985422255, 8985322255 [G-779477]

■ మీ స్వంత వ్యాపారం ప్రారంభించండి మా వెల్నెస్ టీంలో చేరండి. P/T, F/T పనిచేసే అవకాశం. ఎటువంటి అనుభవం అవసరం లేదు. పూర్తి శిక్షణ మెటీరియల్ ఇవ్వబడును. 84648 46673 [G-779476]

■ నర్సరీ నుండి టెన్త్ క్లాస్ వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు అనుభవము కలిగిన అధ్యాపకులు కావలెను. కృష్ణ చైతన్య స్కూల్, పెదకాకాని. 99495 22874 [G-1606]

■ Wanted Immediately Maths, Physics, Chemistry, Zoology, Botany Staff & PRO's for Intermediate Classes. Sri Krishna Jr.College. Pedakakani. 99495 22874 [G-1603]

■ Saripudi Suzuki is hiring for the following positions: Manager, Floor Supervisor, Accountant, Cashier, System Operators, CRM, CRE & Service Advisors. Both Experienced & Freshers can apply. Interview Dt: 07-04-2026, Loc: Guntur. 77999 60199, 149 [G-2]

■ Wanted teachers for KG to 10th PET, Academic Incharges (All Subjects) for the year 26-27, for a School in Guntur. ✆8096970673 [G-1939]

■ Wanted B or D Pharmacy Candidates to work in a pharmacy New Guntur City. PCI Registration mandatory. Ph: 63009 75241 [G-779475]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను : సత్తెనపల్లి పరిసర ప్రాంతముల వారికి ప్రాధాన్యత. జీతం : 12,000/-. సంప్రదించండి : 73969 98125 [V- 6981]

■ ప్రముఖ హోంకేర్ సంస్థ Hydలో వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు కావలెను. జీ: 16,000 to 24,000 రూం। మీల్స్ ఫ్రీ. 9347148051 [SCA26012306]

■ వెలగపూడి, ప్రభుత్వ హై సెక్యూరిటీ పాయింట్‌లో 45సం.లోపు Ex-Servicemen అర్జెంట్‌గా కావలెను. డ్యూటీ: 10 గంటలు జీతం: 28,000-30000. ✆ 7989428979 [B-1303876]

■ AP నెం.1 : రత్న హోమ్ కేర్ 24/7 సేవ కార్యక్రమములో పాల్గొనుటకు ఆడ పనివారు, కేర్ టేకర్స్, workers ను సప్లయి చేయుటకు Agents కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఉచిత వసతి/భోజనం. సెల్: 9398967209, 98850 43314 [NA-7376]

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్
రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ॥ 100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PDF
Tue Apr 07 2026 10:49:24 GMT+0530 (India Standard Time)
Created with JUST ONE PAGE PDF